# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




విద్యుత్ దీపాలంకరణతో కలెక్టరేట్

## రాష్ట్ర ఆవతరణ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

- విద్యుత్ దీపాలతో ముస్తాబైన ఐడిఓసి కార్యాలయం
- వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వనపర్తి, జూన్ 1, ప్రభాతవార్త:** జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవవేడుకలను ఘనంగా, సక్రమంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం జిల్లాకలెక్టరేట్ ప్రాంగణంలో వేడుకలు నిర్వహించే ప్రాంగణం, జెండా ఆవిష్కరణ స్థలం, పోలీస్ గౌరవ వందనం ఏర్పాట్లు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా, సక్రమంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కలెక్టరేట్ భాను ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

## ప్రజావాణికి 23 ఫిర్యాదులు

### సత్వర పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

**నారాయణపేట, జూన్ 1 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 23 ఫిర్యాదులు అందాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ ప్రియాంకతో పాటు అదనపుకలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డికి వివరించి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలన పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

## మానవాళికి ముప్పుగా ప్లాస్టిక్

### సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 1 ప్రభాతవార్త :** ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి, జీవవైవిధ్యానికి, మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని, అందుకే "ప్లాస్టిక్‌కు నో చెప్పండి ప్రకృతికి ఎస్ చెప్పండి"అనే నినాదంతో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా పేర్కొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్మూలనపై అటవీ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లాకలెక్టర్ ఖుష్బూ గుప్తా శనివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కసారి మాత్రమే వాడి పారేసే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో మహమ్మదాబాద్ అటవీ రేంజ్ అధికారి అబ్దుల్ హై, తదితరులు పాల్గొన్నారు.



పర్యటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే

**గద్వాల జూన్ 01,ప్రభాతవార్త :** జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి ధరూరు మండలంలోని జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ గద్వాల - మిగతా4లో..

## నిందితుడ్ని కఠినంగా శిక్షించాలి



బిజెపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**నారాయణ పేట, జూన్ 1 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో మైనర్ బాలిక మృతికి నిరసనగా బజరంగ్ దళ్, బీజేపీ, విహెచ్‌పీతో పాటు పలు హిందూ సంఘాల పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో స్వచ్ఛంద బంద్ కొనసాగింది. వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు సంపూర్ణంగా బంద్ పాటించాయి బంద్‌లో భాగంగా బీజేపీనాయకులు బస్‌డిపో సమీపంలో నిరసన చేపట్టి బస్సులను అడ్డుకోవడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నాగురావు, నామాజీ మాట్లాడుతూ మైనర్ బాలికపై ఒత్తిడి తెచ్చి ఆత్మహత్యకు కారణమైన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరంగా కఠిన శిక్షలు అమలుచేయాలని కోరారు. హిందూ సంఘాల నాయకులు వెంకట్, రాములు, శ్రావణ్, కిరణ్, కౌన్సిలర్ రాము, కృష్ణ, కథలప్ప, వాల్మీకి సంఘంనాయకులు లక్ష్మణ్, లొట్టి శీను తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యక్తిగత స్వేచ్ఛలో జోక్యం అక్రమం

- ఫోన్ ట్యాపింగ్ .. కేవలం రాజకీయ అంశం కాదు
- ఇది రాజ్యాంగబద్ధమైన హక్కులకు సంబంధించిన విషయం
- పోటీ ఎన్నికల్లో జరగాలి.. గూఢచర్య మార్గాల్లో కాదు..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 1, ప్రభాతవార్త :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తన వ్యక్తిగత అంశం కాదని, రాజకీయ అంశం అసలేకాదని, ఇది తెలంగాణ ప్రజల రాజ్యాంగబద్ధమైన హక్కులకు సంబంధించిన అత్యంత కీలకమైన విషయం అని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్ రోడ్ నం.12లో ఉన్నకమీషనర్ ఆఫ్ పోలీస్, ఐసీసీసీ కార్యాలయంలో ప్రత్యేకదర్యాప్తు బృందం (సిట్) అధికారుల ఎదుట ఆయన హాజరై తన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న తన మొబైల్ ఫోన్ అనుమానాస్పదంగా ట్యాపింగ్‌కు గురైందని, దీనిపై తొలిసారిగా తాను డిజిపికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం చాలామంది ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కూడా తమ ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు ఫిర్యాదు చేశారని ఆయన గుర్తు చేశారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాముఖ్యతతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ అనేది కేవలం సంభాషణలను వినడమే కాకుండా, ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితం, కుటుంబ వ్యవహారాలు, వ్యక్తిగత స్వేచ్ఛలో అక్రమ జోక్యం చేసుకోవడమేనని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడికి గోప్యత హక్కు కల్పించబడిందని, సుప్రీంకోర్టు పుట్టస్వామి తీర్పు ద్వారా గోప్యతను ప్రాథమిక హక్కుగా గుర్తించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే ఆర్టికల్ 19 ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛకు హామీ ఉందని, ఫోన్లుట్యాప్ అవుతున్నాయనే భయం ఉంటే ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడలేరన్నారు. భయం ఉన్న చోట స్వేచ్ఛ ఉండదు, స్వేచ్ఛ లేని చోట ప్రజాస్వామ్యం ఉండదు" అని ఆయన పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానమని, రాజకీయ పోటీ ప్రజల మధ్య ఎన్నికల్లో జరగాలని, గూఢచర్య మార్గాల్లో కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణలో నిఘా ద్వారా రాజకీయాలను ప్రభావితం చేసే ప్రయత్నాలపై పూర్తి స్థాయి విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కేవలం రాజకీయ నాయకులకు మాత్రమే సంబంధించినది కాదని, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, న్యాయవాదులు, విద్యార్థులు సహా ప్రతి మొబైల్ వినియోగదారుడి హక్కులకు సంబంధించిన అంశమని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమం స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం జరిగిందని, నిఘా రాజ్యంకోసం కాదని స్పష్టం చేశారు. ఈకేసులో పూర్తి నిజాలు వెలుగులోకి రావాలని, ఎవరు ఆదేశించారు, ఎవరు అమలు చేశారు, ఎంతమంది ప్రభావితులయ్యారు అనే అంశాలపై ప్రజలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ విచారణ ప్రతీకారం కోసం కాదని, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరుగుతోందని తెలిపారు. ఈ కేసులో ఎవరి ప్రమేయం ఉన్నా, వారు ఎంతటి ఉన్నతస్థానాల్లో ఉన్నా చట్టం ముందు సమాధానం చెప్పాల్సిందేనని, ప్రజాస్వామ్యంలో ఎవరూ చట్టానికి అతీతులు కారని యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

## పేదలను విస్మరించిన బీఆర్ఎస్

- ప్రాజెక్టులపై మాట్లాడే హక్కు వారికి లేదు
- ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, జూన్ 01 ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలు తమ కలలు నెరవేరుతున్నాయని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లురవిలు హాజరై లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను సర్పంచులు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, కేశమల్ల అనుష కృష్ణ లబ్ధిదారులతో ఎంపీ, ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు ఒక్క ఇల్లు నిర్మించిన దాఖలాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ మొదటి విడతలో 3500 ఇండ్లను మంజూరు చేశారని, 1500 ఇండ్లకు గృహప్రవేశాలు చేసుకున్నామని, మరిన్ని త్వరలోనే ప్రారంభిస్తామని, అదనంగా మరో 2000ఇళ్లను నియోజకవర్గానికి అందిస్తామని సీఎం ప్రకటించారన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులకు ఎటువంటి లబ్ధి చూపించలేదని నిధులు నియామకాలు సంక్షేమం పూర్తిస్థాయిలో అర్హులకు అందలేదు పదేళ్ల పాలనలో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారు తప్ప ప్రాజెక్టుల నిర్మాణంలో ఒరగబెట్టింది ఏమీ లేదు కాబట్టి ప్రాజెక్టుల మీద మాట్లాడే హక్కు కేటీఆర్, హరీష్ రావుకు లేదు. ఇందిరమ్మ ఇంటి - మిగతా4లో..

## దారి బంద్ చేసి.. కంచె వేసి..

- 70ఏండ్లుగా భూదాన్ భూమి ఇపుడు పట్టా..!
- జడ్చర్ల మండలం గోపులాపూర్ వివాదం..
- కలెక్టరేట్ మెట్లెక్కిన బాధితుడు





**జడ్చర్ల, జూన్1, ప్రభాతవార్త :** ఏడు దశాబ్దాలకు పైగా భూదాన్ భూమి ఒక్కసారిగా పట్టాగా మారింది.. తరతరాలుగా వాడుకలో ఉన్న వ్యవసాయ బాటను కొందరు అక్రమంగా మూసివేయడంతో అటుగా పొలానికి వెళ్లే ఏకైక మార్గం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకుప్రజావాణిలో కలెక్టర్ ఖుష్బూగుప్తాకు వినతిపత్రం అందజేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..జడ్చర్ల మండలం గోపులాపూర్ గ్రామానికిచెందిన శశాంక్ బాదిమి అనే యువ రైతుకు - మిగతా4లో..

## నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి

- ప్రజా సమస్యల పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఎన్‌హెచ్44పై ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- నిష్పక్షపాత విధులతో ప్రజల విశ్వాసం పెంపొందించాలి
- హెల్మెట్ ధరించి, పోలీసులే ప్రజలకు ఆదర్శం కావాలి
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ





ఆన్లైన్లో వివరాలను పరిశీలిస్తున్న ఎస్పీ జానకి

**జడ్చర్ల, జూన్ 1, ప్రభాతవార్త :** పోలీసులు అధికారులు నిస్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న ఎఫ్ఐఆర్ నమోదు విధానం, స్టేషన్ డైరీలు, పెండింగ్ కేసులు, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, బీట్ బుక్స్, సీజ్ ప్రాపర్టీ రికార్డులు, వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్ నమోదు విధానం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి కేసునూ సమయానుకూలంగా నమోదు చేసి సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ప్రతి దశలో పారదర్శకత జవాబుదారీతనం పాటించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర డీజీపీ సివి ఆనంద్ ఆదేశాలను సిబ్బందికి వివరిస్తూ, నిస్పక్షపాత విధులే పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని సూచించారు. ముఖ్యంగా నేషనల్ హైవే44పై అధిక ట్రాఫిక్ రద్దీ నెలకొంటున్న నేపథ్యంలో, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పర్యవేక్షణ, అవసరమైన చోట ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ వంటి అంశాలను కూడా పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదగా పలకరిస్తూ, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన సహాయం అందించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు - మిగతా4లో..

## రాష్ట్ర అవతరణ దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

- 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 01 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా, పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో మంగళవారం 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి హాజరుకానున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ముఖ్య అతిథి ఉదయం 8:00 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. సోమవారం నాగర్‌కర్నూల్ పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ దేవ సహాయంలతో కలిసి వేడుకల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ వేడుకల కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఉదయం 7:35 గంటలకు జిల్లా ఎస్పీ, 7:45 గంటలకు జిల్లా కలెక్టర్, 7:50 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ తరఫున జిల్లా ముఖ్య అతిథి జి. చిన్నారెడ్డి వేడుకల ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. ముఖ్య అతిథి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఉదయం 7:52 గంటలకు తెలంగాణ అమరవీరులస్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛాలతో నివాళులర్పిస్తారని చెప్పారు. అనంతరం ఉదయం 8:00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, 8:05 గంటలకు పోలీసుల కవాతు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఉదయం 8:15 గంటలకు ముఖ్య అతిథి జిల్లాలో అమలవుతున్న రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం 8:50 గంటలకు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, 9:10 గంటలకు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్ సందర్శన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఉదయం 9:30 గంటలకు వందన సమర్పణతో కార్యక్రమం ముగుస్తుందని వివరించారు. వేడుకలకు వచ్చే ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థుల కోసం తగిన సీటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సదుపాయాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమ సమయాలను అనుకూలంగా నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, మేధావులు, పాత్రికేయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కోరారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ ఆర్డిఓ సురేష్ బాబు, తాహసిల్దార్ తబితా రాణి వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

## ఆహార భద్రతా తనిఖీలను ముమ్మరం చేయాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

**నారాయణపేట, జూన్ 1 ప్రభాతవార్త :** జిల్లావ్యాప్తంగా ఆహార భద్రతా తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆహార వ్యాపార సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన చోట జరిమానాలు విధించాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి సలహాకమిటీ (డీఎల్ఏసీ) సమావేశానికి ఆమెఅధ్యక్షత వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాలలు గురుకులాలు హాస్టళ్లలో ఆహార భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మామిడి పండ్ల సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో కృత్రిమ పక్వానికి పాల్పడే - మిగతా4లో..

## బీడీ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆత్మకూర్ జూన్ 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్త పెన్షన్ పథకాన్ని తేనెను నేపథ్యంలో బీడీ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని టియుసిఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బీడీ కార్మికులకు జీవన ప్రతి ఆధారంగా చెల్లిస్తున్న పెన్షన్ విధానాన్ని పూర్తిగా లాక్ చేయడమే కాకుండా



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బీడీ కార్మికుల పెన్షన్ విధానాన్ని పూర్తిగా నిలిపివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజా ప్రభుత్వముగా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త పెన్షన్ పంపిణీలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అత్యధికంగా బీడీ కార్మికులు జీవనం కొనసాగిస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని బీడీ కార్మికులకు పెన్షన్ మంజూరు చేయడంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రోజు ఆత్మకూరులోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీ రామ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, పరిమళ, పావని, భారతమ్మ, శ్యామల తదితరులతో పాటుగా పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక మృతికి కారణమైన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పిడిఎస్‌యు మాజీ జిల్లా అధ్యక్షులు సాయికుమార్**

**దామరగిద్ద, జూన్ 1 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో 16 ఏళ్ల మైనర్ బాలిక అశ్విని మృతికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. సాయికుమార్ డిమాండ్ చేశారు.ప్రేమ పేరుతో ఫైజల్ అనే యువకుడు బాలికను నమ్మించి మోసం చేయడంతో ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆయన అన్నారు.ఆడపిల్లలపై ప్రేమ పేరుతో జరిగే వేధింపులు, మోసాలకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఘటనపై పోలీసులు వేగంగా దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికితీసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.మైనర్ బాలిక మృతికి కారణమైన నిందితుడిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను డిమాండ్ చేశారు.ఆడపిల్లల రక్షణ కోసం మరింత కఠినమైన చట్టాలను అమలు చేయాలని సాయికుమార్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సెర్మోనియల్ గార్డ్ రిహార్సల్స్ పరిశీలించిన అదనపు ఎస్పీ

**నారాయణపేట, జూన్ 1 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన సెర్మోనియల్ గార్డ్ రిహార్సల్స్‌ను అదనపు ఎస్పీ (డీఏఆర్) ఎం.డి. రియాజుల్ హక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సెర్మోనియల్ గార్డ్ సిబ్బంది నిర్వహించిన కవాతు, గౌరవ వందనం కార్యక్రమాలను ఆయన నిశితంగా



సూచనలు ఇస్తున్న అదనపు ఎస్పీ

పరిశీలించి పలుసూచనలు చేశారు.తెలంగాణ రాష్ట్రఅవతరణ దినోత్సవం ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని,ఈవేడుకలను అత్యంత గౌరవప్రదంగా, క్రమశిక్షణతో నిర్వహించాల్సిన బాధ్యత పోలీసుశాఖపై ఉందని పేర్కొన్నారు.గార్డ్ఆఫ్ ఆనర్‌లో పాల్గొనే పోలీసు సిబ్బంది సమయ పాలన పాటిస్తూ,ఏకరూపతతో,క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు.జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంటీవో, ఆర్ఐ విజయ్ భాస్కర్, ఆర్ఎస్ఐ శివశంకర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రంజిత్ గౌడ్

**నవాబ్‌పేట,జూన్ 1 ప్రభాతవార్త :** మండలంలోని యన్మనగండ్ల సర్పంచ్ రంజిత్ గౌడ్ సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌ల సం ఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేశ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భం



రాష్ట్ర ఉపాధ్యక్షుడు రంజిత్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గా ఆయన మాట్లాడుతూ సర్పంచుల సమస్యలపై తాను క్రియాశీలకంగా నిస్పక్షపాతంగా సమస్యలను పరిష్కరించడానికి నావంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. సోమవారం ఉపాధ్యక్షులుగా నియమితులై రంజిత్ గౌడ్ ను నవాపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాడెమోని నరసింహులు మండలనాయకులు వివిధగ్రామాల సర్పంచ్ల ఆధ్వర్యంలోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రుద్రారం సర్పంచ్ రవీందర్, కొండాపూర్ రాఘవేందర్, లోకిరేవు లింగంపల్లి మల్రెడ్డిపల్లి సర్పంచు తోట రాములు, నవాబ్‌పేట మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, నాయకులు కృష్ణయ్య గౌడ్, మెండే అంజయ్య, కో ఆప్షన్ తాహేర్, ఎన్మన్‌గండ్ల హనుమంతు, పలు గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు చెల్లించాలని నిరసన

**అచ్చంపేట, మే, 1 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న నాలుగు నెలల జీతాలు చెల్లించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు సోమవారం నిరసన వ్యక్తం చేయడం జరిగిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్ పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ బడ్జెట్ ద్వారా నేరుగా గ్రామపంచాయతీ వర్కర్స్ ఖాతాలో





వినతి పత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

జీతాలు వేయాలి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమాద బీమా 20 లక్షలు వర్తించే విధంగా చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన గ్రామ పంచాయతీల పనిచేస్తున్న కార్మికుల బతుకులు మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించి గ్రీన్ బడ్జెట్ ద్వారా వారి వేతనాలు చెల్లిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం సూపరింటెంట్ మధుసూదన్ గౌడ్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు బాలస్వామి, ఏమయ్యా, నాయకులు విష్ణు, నాసరయ్య, ధర్మ, మల్లేష్, లచ్చమ్మ, హుస్సేన్,అమ్మ సరిత, పద్మ తదితరులు ఉన్నారు.

## అగ్నివీర్ లో ఇద్దరికీ ఆర్మీ ఉద్యోగాలు

**పెద్దమందడి, జూన్ 1 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని ముందరతాండ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు భారత సైన్యంలో ఉద్యోగాలు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. 2025 సంవత్సరంలో హన్మకొండలో నిర్వహించిన అగ్ని వీర్ ఆర్మీ ర్యాలీలో ముందరితాండకు చెందిన యువకులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో





ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన యువకులు అర్జున్, గణేష్

అర్జున్ టెండూల్కర్ అగ్నివీర్ జనరల్ డ్యూటీ విభాగంలో ఎంపికై ఆర్మీ ఉద్యోగాన్ని సంపాదించాడు. అదే ర్యాలీలో పాల్గొన గణేష్ కూడా ప్రతిభ కనబరిచి అగ్ని టెక్నికల్ విభాగంలో ఉద్యోగం పొందారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఒకేసారి భారత సైన్యంలో ఉద్యోగాలు సాధించడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. దేశసేవ చేసే అవకాశం తమ కుమారులకు రావడంతో వారి తల్లిదండ్రుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే తాండలోని పెద్దలు యువకులు ప్రజాప్రతినిధులు, నాయకులు ఇద్దరి యుకులను అభినందిస్తూ వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత యువతకు అర్జున్ టెండూల్కర్, గణేష్ ఆదర్శంగా నిలిచారని పలువురు పేర్కొన్నారు. దేశ రక్షణలో భాగస్వాములు కానున్న ఈ యువకులకు ముందరతాండ గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

### ప్రజా సమస్యల పరిష్కారమే

## బీసీ పొలిటికల్ జెఏసి ఎజెండా...

- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేందర్ నాయుడు నియామకం
- దశాబ్ద కాలంగా ప్రతిపక్ష పాత్రతో అవినీతిపరుల భరతం పడుతున్నాం
- బీసీ పొలిటికల్ జేఏసీకి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి వెన్నంటి ఉంటాం
- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



వర్కింగ్ ప్రెసిడెంట్‌ను సన్మానిస్తున్న రాచాల

**వనపర్తి,జూన్1,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే తమ ఎజెండాగా భావించి బీసీ పొలిటికల్ జేఏసీ ముందుకు సాగుతుందని బీసీపొలిటికల్ జెఏసి స్టేట్‌చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు కార్యక్రమంలో మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన బి.మహేందర్ నాయుడును బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా రాచాల నియమించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేడుమదనపురం మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా మహేందర్ నాయుడు ముందుండి ప్రజల పక్షాన పోరాటం సాగిస్తున్నాడని,ఆయన సేవలు ఒక మండలానికి పరిమితం కాకుండా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా నియమిస్తున్నట్లు తెలిపారు. గత దశాబ్ద కాలంగా బీసీ పొలిటికల్ జేఏసీ నిర్వహిస్తున్న అనేక ఉద్యమాలలో మహేందర్ నాయుడు చురుకైన పాత్ర పోషించాడని అన్నారు.గొప్ప పోరాట పటిమ కలిగిన నాయకుడు వర్కింగ్ ప్రెసిడెంటుగా ఉంటే బీసీ పొలిటికల్ జేఏసీ మరింత బలపడుతుందనే నమ్మకంతో ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. నేటినుంచి జిల్లాలోని అన్ని మండల కమిటీలు నాయకులు మహేందర్ నాయుడు నాయకత్వంలో మరింత చురుకుగా పాలు పంచుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. గత దశాబ్ద కాలంగా బీసీ పొలిటికల్ జేఏసీకి ఏ విధంగా సహకరించారో మహేందర్ నాయుడుకు కూడా అదేవిధంగా ప్రోత్సహించి వెన్ను తట్టి నిలవాలని ప్రజలకు, బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులకు, మీడియాకు విజ్ఞప్తి చేశారు. అన్ని ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి ప్రతిపక్ష పాత్ర పోషించడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో అవినీతికి పాల్పడుతున్న అధికారుల భరతం పట్టడంలో కూడా ముందు నిలుస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్రకార్యదర్శి వివిగౌడ్ నాయకులు బాలవర్ధన్,రాములు,కురుమూర్తి,ఉదయ్,రమేష్ పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### డీఈఓకు వినతిపత్రం అందిస్తున్న ఎబివిపి

**అచ్చంపేట,మే, 1ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు విద్యార్థుల హక్కుల పరిరక్షణకు సంబంధించి డీఈవో రమేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మొక్తాల శంతన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని పేర్కొన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ) ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును తప్పనిసరిగా అమలు చేసి, పేద మరియు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీటి సమస్య, మరుగుదొడ్లు, ఫర్నిచర్ ఇతర విద్యా సౌకర్యాల లోపంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజునే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు ఇతర విద్యా సామగ్రి అందేలా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు,నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, విష్ణు నాయుడు, జీవన్, చందు ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



డిఈఓకు వినతిపత్రం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో చైర్మన్ సదాశివ రెడ్డి

**నారాయణపేట, జూన్ 1 ప్రభాతవార్త :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా నారాయణపేట మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి, మాజీ డీసీసీ సభ్యులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ మాధవ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గౌస్,మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ వెంకటయ్యతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలాల్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారులు బోయ అనంతమ్మ-రాములు కుటుంబానికి మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలాల్‌పూర్ సర్పంచ్ మహాలింగప్ప,ఉపసర్పంచ్ ఆర్. మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు తమప్ప, రేఖ, అంజి, జ్యోతి, లింగం, నాగమ్మ, తిమ్మప్ప, సడక్ శివప్ప, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాకిటి శివలింగప్ప, యువజన అధ్యక్షుడు తిమ్మారెడ్డి, అనిల్ కుమార్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

## చెరువు ఒండ్రు అక్రమ తరలింపుపై ఆగ్రహం

### మక్తల్ ఈఈ కార్యాలయం ఎదుట ఈ నెల5న ప్రజా సంఘాలధర్నా

**మక్తల్ టౌన్, జూన్ 1 ప్రభాతవార్త:** చెరువులోని ఒండ్రు మట్టిని నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్న తీరును దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక తీవ్రంగా ఖండించింది. పంట పొలాల అవసరాలకు వినియోగించాల్సిన ఒండ్రును ఇటుక బట్టీలకు తరలించడంపై నిరసనగా ఈ నెల 5తారీకు శుక్రవారం రోజున మక్తల్ ఈ ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఇరిగేషన్, మైనింగ్ శాఖల నిబంధనలను తుంగలో తొక్కి చెరువులోని ఒండ్రును ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. పాలక, ప్రతిపక్ష పార్టీలు చెరువులోని వండ్రును తమ ఆర్థిక ప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయని, దీంతో తాలూకాలోని రైతాంగం, వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతోందని మండిపడ్డారు.ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వాగులను, చెరువులను తమ ఆర్థిక ప్రయోజనాలకు అడ్డాగా మార్చుకోవడం పరిపాటిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట వ్యతిరేకంగా ఒండ్రు తరలిపోతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.నిబంధనల ప్రకారం ఇటుక బట్టీలకు ఒండ్రు ఇవ్వాలంటే ఓపెన్ టెండర్లు పిలవాలనీ గ్రామసభ ఆమోదం తప్పనిసరి చేయాలని ఇవేవీ జరగకుండా అధికారం లేకపోయినా అనుమతులు ఇచ్చిన మక్తల్ ఈఈని వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు.రైతుల పొలాలకు ప్రభుత్వమే ఒండ్రను చేరవేయాలనీ ప్రధానంగా డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం జూన్ 5న జరిగే



పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రజా సంఘాల నాయకులు

ధర్నాలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, కుల నిర్మూలనా పోరాట సమితి అధ్యక్షులు డి.చంద్రశేఖర్, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు, కర్నే గ్రామ రైతు మల్లేశ్వర్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవిందరాజు, ఏఐటీయూసీ నాయకులు ఆంజనేయులు,దళిత నాయకులు జీర్గల నాగేష్ మాదిగ, టి.యు.సి.ఐ.సి జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్, జిల్లా నాయకులు ఆంజనేయులు, మానవ హక్కుల కార్యకర్త బి. మద్దిలేటి, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు కళ్యాణం రాజు, కే.ఎన్.పి.ఎస్ నాయకులు విజయ్ కుమార్, లింగన్న, లింగంపల్లి రైతు నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ


**మద్దూరు, జూన్ 1 ప్రభాతవార్త :** మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కొత్త విద్యాసంవత్సర అడ్మిషన్ల నేపథ్యంలో కళాశాల అధ్యాపక బృందం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించింది. ప్రభుత్వ కళాశాలలో లభించే విద్యా సదుపాయాలు, నాణ్యమైన బోధన, ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నుజత్ నదీమ్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థులకు ఉచిత అల్పాహారం, ఉచిత మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని ఇంటర్ బోర్డు అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో చేరి విద్యార్థులు మంచి విద్యా అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాములు, రాజేష్, శీను రెడ్డి, విజయకాంత్, సురేష్, రాజశేఖర్, అంబర్నాథ్, సంతు నాయక్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

### ఆత్మకూర్ మున్సిపల్

## కమిషనర్‌గా నరేష్ కుమార్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఏ నరేష్ కుమార్

**ఆత్మకూర్ జూన్ 1, ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్‌గా ఏ నరేష్ కుమార్ సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు మున్సిపల్ గా కమీషనర్ గా పని చేస్తూ శశిధర్ అకస్మాత్తుగా ఆదివారం రోజు సంగారెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో సోమవారం రోజు వీడ్కోలు సమావేశం నిర్వహించిన అనంతరం ఆత్మకూర్ కొత్త మున్సిపల్ కమిషనర్‌గా నరేష్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. పరిగి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న నరేష్ కుమార్ ఆత్మకూర్‌కు కొత్త మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు.

### గుర్తు తెలియని వాహనం

## ఢీకొని వ్యక్తి మృతి

**దేవరకద్ర, జూన్ 1 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొని కౌకుంట్ల మండలానికి చెందిన తూర్పు వెంకటన్న పెద్ద కుమారుడైన తూర్పు రామకృష్ణ దుర్మరణం పాలయ్యాడు. ఆదివారం సాయంత్రం తూర్పు రామకృష్ణ అప్పంపల్లి గ్రామం నుండి డీజిల్ తీసుకుని స్వగృహానికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్ళిపోయింది. తూర్పు రామకృష్ణ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తి చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న దేవరకద్ర ఎస్సై నాగన్న కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



రామకృష్ణ (ఫైల్)

### బాసర ట్రిపుల్ ఐటీకి

## ఎంపికైన మద్దూరు విద్యార్థినులు

**మద్దూరు, జూన్ 1 ప్రభాతవార్త :** మద్దూరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు జంగెరి పూర్విక, జంగెరి శుభప్రియ బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి ప్రతిభ చాటారు. పదవ తరగ తిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ అక్కాచెల్లెళ్లకు ఇద్దరికీ ఒకే సారి ట్రిపుల్ ఐటీలో ప్రవేశం లభించడం విశేషంగా నిలిచింది. విద్యార్థినుల ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉపాధ్యాయులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.





జంగెరి పూర్విక , జంగెరి శుభప్రియ

## ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ కావాలని ఆహ్వానిస్తున్న అధ్యాపక బృందం

**దామరగిద్ద, జూన్ 1 ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని దామరగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ కుమార్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని సజనాపూర్ గ్రామంలో ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కళాశాలలో ప్రవేశాలు పొందాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమైనందున అర్హులైన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పటేల్ రాంరెడ్డి, తాటి కృష్ణ, ప్రేమ్ సాగర్, రాంచంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**వీపనగండ్ల మే 1,ప్రభాత వార్త :** వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రతిపాదిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి సోమవారం నాడు స్థలాన్ని గ్రామ సర్పంచ్ పల్ల జయంతి పంచాయతీ కార్యదర్శి శ్యామ్ , గ్రామ పెద్దలు పరిశీలించారు.ఈ సందర్భంగా ప్లాంట్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న స్థల పరిస్థితులను, అవసరమైన మౌలిక సదుపాయాలను అధికారులు పరిశీలించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.గ్రామ ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన తాగునీరు అందించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ గౌడ్, వేణుమాధవ్ రెడ్డి, ఉడుత మోలాలి,చందన్ గౌడ్, సురేష్ రెడ్డి, కురుమయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేరళ్లపల్లి ప్రైవేట్ వెంచర్‌లో వివాదం

◆ గ్రామపంచాయతీ కార్యాలయంలో నాయకుల మధ్య వాగ్వాదం



వెంచర్ యజమాని సుభాషన్‌తో గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన దృశ్యం

**బాలానగర్, జూన్ 1 ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని నేరళ్లపల్లి గ్రామ శివారులో గల ప్రైవేట్ వెంచర్‌లో కొందరు కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి పనులను అడ్డుకోవడంతో ఈ అంశం రాజకీయ నాయకుల మధ్య వాగ్వాదానికి తెర లేపింది. వెంచర్ యజమాని తమ గ్రామంలో శివాలయం నిర్మిస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీ ఇప్పటివరకు నెరవేర్చకపోవడంతో వెంచర్‌లో అభివృద్ధి పనులను నిలిపివేశామని గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం వెంచర్ యజమాని సుభాషన్‌తో గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.అయితే తాను శివాలయం నిర్మిస్తానని ఎవరికి ఎలాంటి హామీ ఇవ్వలేదని సుభాషన్ స్పష్టం చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్ ఖలీల్ అక్రమాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గ్రామ క్రీడా ప్రాంగణాన్ని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించారని విమర్శలు గుప్పించారు.అయితే చివరికి వెంచర్ యజమాని సుభాషన్ స్పందిస్తూ తమ వెంచర్ లో అక్రమంగా చొరబడి, అభివృద్ధి పనులు నిలిపివేస్తే చట్ట బద్ధంగా ఫిర్యాదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తనకు రెండు నెలల సమయం ఇస్తే తమకు తోచినంత గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇవ్వడంతో ఈ వివాదం సద్దుమణిగింది.

## అంగన్‌వాడీల బలోపేతానికి కృషి చేయాలి

**లింగాల, జూన్1, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే అంగన్‌వాడీల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పద్మనపల్లి సర్పంచ్ శంకర్ నాయక్ అన్నారు.ప్రజా పాలనలో భాగంగా మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అంగన్‌వాడి టీచర్ రాధ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గ్రామ సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ మూడు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరిని అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం ద్వారా పౌష్టికాహారం అందజేయడంజరుగుతుందని,మధ్యాహ్నం భోజనంతోపాటు గుడ్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ప్రీస్కూల్ సెంటర్లో నమోదైన విద్యార్థులకు ఆటపాటలతో విద్యా బోధన ఉంటుందని తెలిపారు. అంగన్‌వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ దేవి, అంగన్వాడీ టీచర్ రాధ ఆయా శారద, ఆశ వర్కర్ జ్యోతి, బుక్ కీపర్ అలివేల తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ అంబేద్కర్ కూడలి వద్ద ట్రాఫిక్ నియంత్రణ పనులు ముమ్మరం

**మక్తల్ టౌన్, జూన్ 1 ప్రభాతవార్త:** పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా డివైడర్ వద్ద బొలార్డులు ఏర్పాటు చేస్తున్నారు. మక్తల్ ట్రాఫిక్ పోలీసులు బారికేడ్లు, సూచిక బోర్డులతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా సిబ్బంది రోడ్డు భద్రతా పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రధాన కూడలి కావడంతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ప్రమాదాలు నివారించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు స్థానికులు తెలిపారు. పక్కనే వృద్ధ మహిళలు, పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు వీలుగాఏర్పాట్లు చేస్తున్నారు. చిరు వ్యాపారులు, దుకాణాల మధ్య ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు చూసి పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అచ్చంపేట ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**ఉప్పునుంతల, జూన్1 ప్రభాతవార్త:** ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సోమవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో నిర్వహించిన గృహప్రవేశం కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు ఎంపిడిఓ వరుణ్ తేజ, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, డైరెక్టర్ గోపిరెడ్డి రమేష్ రెడ్డి, రత్లావత్ కృష్ణ, సర్పంచు ఆర్కపల్లి జగదాంబ దాస్,ఉప సర్పంచ్ హరీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోపిరెడ్డి రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు పంట వైవిధ్యీకరణపై అవగాహన

**ధన్వాడ, జూన్ 1 ప్రభాతవార్త:** ధన్వాడ రైతు వేదికలో ధన్వాడ క్లస్టర్ పరిధిలోని ధన్వాడ, కంసాన్‌పల్లి, పాతపల్లి గ్రామాలకు చెందిన మహిళా సంఘాల రైతులు ఇతర రైతులకు పంట వైవిధ్యీకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు పంట వైవిధ్యీకరణ ప్రాముఖ్యత, నకిలీ విత్తనాల నివారణ, పంట వ్యర్థాలను కాల్చకుండా ఎరువుగా వినియోగం,నానో యూరియా-నానో డిఏపి వినియోగం, అనువైన వరి రకాల సాగు, ఆయిల్ పామ్ సాగు,దానిలాభాలపై వివరించారు.కూరగాయలు,పండ్లు, నూనెగింజలు, పప్పుదినుసులు, ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాతపల్లి సర్పంచ్ టేరప్ప,మండలవ్యవసాయ అధికారి నవీన్‌కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి సైమన్, ఆయిల్ ఫెడ్‌ఫీల్డ్ ఆఫీసర్, గ్రామీణ అభివృద్ధి శాఖ సీసీ, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ

### నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం: ఎంపీ మల్లు రవి

**అచ్చంపేట,మే 1 ప్రభాతవార్త:** ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే, డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.సోమవారం అచ్చంపేట మండలంలోని అంకిలోని పల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను వారు ముఖ్య అతిథితులుగా హాజరై ప్రారంభించారు. అదే గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమామ హేశ్వర దేవాలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, అంతటి మల్లేష్, నరసయ్య యాదవ్, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**కొల్లాపూర్,జూన్1, ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం, వెన్నచర్ల గ్రామములో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమము సందర్భంగా ఎండీ ఉషాన్ బీ ఖాజా కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు గృహ ప్రవేశం కార్యక్రమానికి పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరయ్యారు. మాజీ ఎంపీపీ ఇందిరమ్మ ఇల్లును రిబ్బన్ కట్ చేసి కుటుంబానికి, హార్థిక శుభకాంక్షలు తెలియజేసారు.లబ్దిదారులు కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, ఇందిరమ్మ ఇండ్ల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకి, పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో పాల్గొన్న వారితోపాటు పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బి శ్రీనివాస్ యాదవ్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగపూరి విష్ణు,మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపాల్ రావు,గ్రామఉప సర్పంచ్ బై రాముడు,మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య,మాజీ ఎంపీటీసీ డి రవికుమార్, గ్రామ వార్డు మెంబెర్స్ మద్దని పద్మ అగరయ్య,వంగూరి రాంప్రసాద్,బైని కూర శివాలీలా బాబు,వంగూరి చెన్నమ్మ రామకృష్ణ, గ్రామ నాయకులు వి బాలింగ చారి, జంగం పెద్ద నాగరాజు, ఎండీ అలిమ్,జి.రాముడు,కే సత్య నారాయణ గౌడ్, కాశిమ్,జి ఎల్లయ్య, కుటుంబ సభ్యులు వచ్చిన అతిథులందరినీ శాలువతో సన్మానించి సత్కరించారు.

## లింగంపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**మక్తల్ టౌన్, జూన్ 1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో, వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో లింగంపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. పాలమూరు రాంరెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్, లింగంపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సహకారంతో ఈ శిబిరం నిర్వహించారు. మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్‌కుమార్, కట్టా సురేష్‌గుప్తా, లింగంపల్లి సర్పంచ్ శిబిరాన్ని ప్రారంభించారు.సుమారు 100 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో దాదాపు 40 మందిని శస్త్ర చికిత్సల నిమిత్తం రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించినట్లు వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు అల్కూరి రవికుమార్ తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే చాలా గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వేలాది మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయించామని ఆయన పేర్కొన్నారు. సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ షాలమ్, కావలి రాజేందర్, లింగంపల్లిఉపసర్పంచ్, వార్డుసభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

◆ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జూన్ 1, ప్రభాతవార్త:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగ రావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్కృష్ణలతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలోపరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.ఈ వారం వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయన్నారు.ప్రజావాణి అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించామన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ ఫైల్స్‌ను జూన్ 15వ తేదీలోగా క్లియరెన్స్ చేయాలనిఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



డ్రగ్స్ ఫ్రీ పోస్టర్‌ను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు

**గద్వాల జూన్ 1,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ నిషేధానికి చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాలను పురస్కరించుకొని అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సింగిల్ యూజు ప్లాస్టిక్ కవర్లను ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో ఈకవర్లను వినియోగించకుండా పౌరులందరూ సహకరించాలన్నారు. ఈ నెల ఐదున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీల లో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలువురు జిల్లా అధికారులతో కలిసి ప్లాస్టిక్ నిషేధంపై ముద్రించిన గోడపత్రికలను విడుదల చేశారు.మే 31న వరల్డ్ నో టొబాకో డే పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రసంగించారు.జిల్లాలో డ్రగ్స్ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి చేయాలన్నారు. పొగాకు ఉత్పత్తులను తీసుకోవడంవలనకలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు.ఈ సందర్భంగా డ్రగ్ ఫ్రీఇండియా పేరుతో ముద్రించిన గోడ పత్రికలను కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. అనంతరం పొగాకు ఉత్పత్తులు తీసుకో కుండా ఉండాలనేప్రతిజ్ఞను చేయించారు.ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, అటవీ శాఖ రేంజ్ అధికారి పర్విజ్అహ్మద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి**



ఇందిరమ్మ ఇండ్ల గృహ నూతన లబ్ధిదారులతో ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కళను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తాడూరు మండల కేంద్రం మరియు యాదిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలకు సోమవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులను ఎమ్మెల్యే అభినందించి, వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం 4 గోడలు మాత్రమే కాదని, ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం మరియు భవిష్యత్తుకు భరోసా కల్పించే శాశ్వత ఆస్తి అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వంనిరంతరం కృషి చేస్తుందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడూరు సర్పంచ్ మల్లయ్య, మండల్ అధ్యక్షుడు యార రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, చైర్మన్ రామచంద్రరెడ్డి,మాజీ గ్రామ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు,లబ్ధిదారులుమరియుగ్రామస్తులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# కర్రెగుట్ట మైనింగ్‌పై మళ్లీ ఆందోళన

◆ మూడు గ్రామాల ప్రజలు పోరాటానికి సిద్ధం

◆ బిఆర్ఎస్ నాయకులు



మైనింగ్‌కు సంబంధించిన కర్రెగుట్ట



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**ధన్వాడ, జూన్1 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని ఎమ్మెనోనిపల్లి, గున్ముక్ల, గ్రామాల మధ్యలో ఉన్న 144 సర్వే నంబర్ లో గల కర్రెగుట్టమైనింగ్ వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారి తీస్తోం ది. గతంలో ప్రభుత్వ ప్రయత్నాలను అఖిలపక్షంగా అడ్డుకున్న ఈ మూడు గ్రామాల ప్రజలు.. మళ్లీ అదే అంశంపై ఆందోళనకు సిద్ధమవుతున్నారు. సమాచారం ప్రకారం, కర్రెగుట్టలో మైనింగ్ కార్యకలాపాలకు ప్రభుత్వం మరోసారి అనుమతులు ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనివార్తలు వెలువడటంతో గ్రామాల్లో తీవ్రఆందోళన నెలకొంది. గతంలో పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి మైనింగ్‌ను అడ్డుకున్న ప్రజలు.. ఈసారి మరింత ఉధృతంగా పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు.గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం, గుట్టలో మైనింగ్ చేపడితే పర్యావరణానికి తీవ్రమైన నష్టంవాటిల్లే ప్రమాదం ఉందని అంటున్నారు. ముఖ్యంగా జింకలు,నెమళ్లు, కుందేళ్లు వంటి అడవి జంతువులు తమ నివాసాలను కోల్పోయి అంతరించిపో వచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే కాకుండా, మైనింగ్ కార్యకలాపాల ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోర్లు ఎండిపోవచ్చని రైతులు చెబుతున్నారు. దీని వల్ల పంటలు పండక రైతులు జీవనోపాధి కోల్పోయి వలసలు వెళ్లే పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ అంశంపై ఇప్పటికే పలు రాజకీయ పార్టీలు స్పందించాయి. ధన్వాడలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ఆ మూడు గ్రామాల ప్రజలకు జీవనోపాధిగా ఉన్న ఈ గుట్ట తీయడం వలన మూగజీవులు మిమ్మల్ని జింకలు అంతరించి పోయే ప్రమాదం ఉంది బోర్లు ఎండిపోయి నీళ్ల లేక పంటలు కూడా పండకపోవడంతో వలసలు వెళ్ళవలసి వస్తుందని గుట్ట వద్దకు ఎవరైనా వస్తే అడ్డుకుంటాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, గున్ముక్ల మాజీ ఎంపీటీసీ సుధీర్ కుమార్ రావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ కొన్నింటిశివారెడ్డి,వడ్ల శాంతికుమార్, నరసింహారెడ్డి, శ్రీనివాసులు గౌడ్,శ్రీనివాసులు, సచిన్, ఎం. నర్సింలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

◆ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు



**కొల్లాపూర్,జూన్1, ప్రభాతవార్త:** పెంట్లవెల్లి మండలంలోని గ్రామా పంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు దాదాపు 4 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందు సోమవారం నాడు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో నాగేందర్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఆ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్లకు ఇచ్చే వేతనం నెల నెలకి ఇవ్వాలని అట్లాగే పెండింగ్లో ఉన్నటువంటి నాలుగు నెలల వేతనాన్ని తక్షణమే ఇవ్వాలని వారు పని చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ వారూ ఆర్థాకలితో అలమటిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తక్షణమే వారికి రావాల్సినటువంటి పెండింగ్ వేతనాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగేవారికి సంబంధించినటువంటి డ్రెస్సులు సబ్బులు నూనెలు గ్లౌజులు వర్కర్లకు తక్షణమే పంపిణీ చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన వర్కర్ల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని అన్నారు అట్లాగే సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం చట్టం 26,000 ఇవ్వాలని ఉన్న ఎక్కడ అమలు కావటం లేదని తక్షణమే కనీస వేతనం 26,000 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిరిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ వారు అర్థాకాలితో అలమటిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు వారికి ఇచ్చేటువంటి వేతనాన్ని ప్రతి నెల నెల ఇవ్వాలని లేనిచో సిఐటియు, గ్రామ పంచాయతీ వర్కర్ సంఘాల కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్ల రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగాధర్నా నిర్వహించడం జరిగింది.గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బాలరాజు నాయకులు ఖాజా ,మాసియ్య, కాసిం,పద్మ దేవమ్మ ,ఎల్లమ్మ ,నాగమ్మ సుభద్రమ్మ ,కవిత ,రామస్వామి కృష్ణయ్య దేవమ్మ పాల్గొన్నారు.

## పెద్దతండాలో బంజారా భవన్‌కు రూ.25 లక్షల నిధులు మంజూరు



**భూత్పూర్,జూన్1,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలో బంజారా భవన్ నిర్మాణానికి రు.25లక్షలు మంజూరుకాగా,దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి సమక్షంలో సోమవారం ఓఎస్డీ అల్లూరి లక్ష్మణ్ నుంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడుడాక్టర్ కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రు.25లక్షల మంజూరు పత్రాన్ని స్వీకరించారు.పెద్దతండాలో బంజారా భవన్ నిర్మాణం కోసం రు.25లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జీఎంఆర్‌కు డాక్టర్ కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మక్తల్‌లో చిరుజల్లులు

◆ ఉపశమనం పొందిన ప్రజలు

**మక్తల్,జూన్ 1 ప్రభాతవార్త:** మండుతున్న ఎండలతో అల్లాడుతున్న మక్తల్ ప్రజలకు సోమవారం సాయంత్రం కురిసిన చిరుజల్లులు కాస్త ఉపశమనం కలిగించాయి. పట్టణంలోని ప్రధాన కూడలి, బస్టాండ్ పరిసరాల్లో సాయంత్రం నుంచి ఆకాశం మేఘావృతమై చిన్నపాటి వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఈ చిన్నపాటి వర్షం వాతావరణాన్ని చల్లబరిచింది. రైతులు సైతం ఈ వర్షానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.వానాకాలం పంటల సాగుకు ఇది ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జూన్ 3న బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు సదస్సు

**ధన్వాడ, జూన్ 1 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిజిటల్ సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు ఈ నెల 3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్. రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సదస్సుకు రాష్ట్ర పార్టీ ఇంచార్జ్‌గానియమితులైన జిల్లా ఇన్చార్జి, మాజీ హోం శాఖ మంత్రి మహమూద్ అలీ,నియోజకవర్గ ఇంచార్జి మేడి రాజీవ్ సాగర్ హాజరవుతారని తెలిపారు.పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధన్వాడ బీఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు డీ.మల్లేష్ గౌడ్ కోరారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**బాలానగర్, జూన్ 1 ప్రభాతవార్త:** బాలానగర్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయ సముదాయాల భూమిలో అక్రమ క్రయ విక్రయాలు జరిగాయని మండల కేంద్రానికి చెందిన కటిక మధు సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని 204, 205, 206 సర్వే నెంబర్లో గతంలో గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి ప్రభుత్వ కార్యాలయ సముదాయం కోసం దాదాపు 4 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారన్నారు. లక్ష్మారెడ్డి కుమారుడు అందులో కొంత భాగం భూమిని ప్రభుత్వం నుంచి తిరిగి తీసు కుని, ఆయన ఇతరులకు విక్రయించారని, ఈ క్రయవిక్రయాలపై రికార్డులు పరిశీలించి,సమగ్ర విచారణ చేయించాలని, విచారణ పూర్తయ్యే వరకు అందులో ఎలాంటి క్రయవిక్రయాలు జరగకుండా ఆదేశాలు జారీ చేయాలన్నారు.అనంతరంఉన్నత స్థాయి అధికారు లతో సర్వే చేయించి,ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## ట్రిపుల్ ఐటీలకు ఎంపికైన దామరగిద్ద విద్యార్థినులు

**దామరగిద్ద, జూన్1 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలానికి చెందిన పలువురు విద్యార్థినులు ట్రిపుల్ ఐటీలలో సీట్లు సాధించి ప్రతిభ చాటారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగులమ్మాడక గ్రామానికి చెందిన వైశాలి, కోమలిబాయి మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి ఎంపికయ్యారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విట్లాపూర్‌కు చెందిన శైలజ, అక్షిత కూడా మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించారు.ఇక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కానుకుర్తి గ్రామానికి చెందిన శరణ్య బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి ఎంపికైంది. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలు పొందడం పట్ల విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఎంఈఓ కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ,నాగిరెడ్డి,ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు.

## గంజాయి సేవిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు

**కల్వకుర్తి, జూన్ 1 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఎల్లికల్ రోడ్‌లో గంజాయి సేవిస్తున్న కల్వకుర్తి పట్టణానికి చెందిన మహమ్మద్ షఫీ, శివ, అజయ్, ఎల్లికల్ గ్రామానికి చెందిన ఆనంద్, శివ అనే ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి సత్ప్రవర్తన కొరకు వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్ఐ కురుమూర్తి పేర్కొన్నారు. అనంతరం మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నిందితులను డి అడిక్షన్ సెంటర్‌లో చేర్పించామని ఎస్ఐపేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయించిన, సేవించిన వారిపై కేసులు నమోదు చేసిచట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.యువత మత్తు పదార్థాలు సేవించి తమ తల్లిదండ్రులకు సమాజానికి ప్రమాదమన్నారు.ఎవరైన అలాంటి వారు ఉంటే వారి ఆచూకీ కదలికలు పోలీసులకు సమాచారం తెలుపాలని కోరారు.

## విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

**దేవరకద్ర, జూన్ 1 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓవ్యక్తి మృతి చెందిన ఘటన దేవరకద్ర మండలంలో చోటుచేసుకున్నట్లు దేవరకద్ర ఎస్సై నాగన్న తెలిపారు. పోలీసుల కథనం మేరకు... దేవరకద్ర మండల పరిధిలోని గురకొండ గ్రామానికి చెందిన కన్యమోని నర్సింలు (45) ఉపాధి నిమిత్తం దేవరకద్రలో నివాసం ఉంటూ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఈ క్రమంలో చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు అనే వ్యక్తి నిర్మిస్తున్న నూతన ఇంటి నిర్మాణ పనుల కోసం నర్సింలువెళ్లాడు. పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఇనుప స్టూల్ కింద ఉన్న వైరు నుండి విద్యుత్ సరఫరా కావడంతో నర్సింలు తీవ్రవిద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనపైమృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిదర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై నాగన్న వెల్లడించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నట్లు తెలుస్తోంది.

## బడీడూ పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

**వెల్దండ, జూన్ 1 ప్రభాతవార్త:** బడీడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ చంద్రుడు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ చంద్రుడు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటల కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి, కార్యకర్తలు కలిసి వారి వారి గ్రామాలలో ఉన్న బడీడూ పిల్లలను బడి బయట పిల్లలని మధ్యలో బడిలో మానేసిన పిల్లలను గుర్తించి వారందరినీ బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని బడీడూ పిల్లలందరూ పాఠశాలలో నే ఉండాలనే కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుతో పాటు ప్రధాన ఉపాధ్యాయులు అంగన్వాడి, కార్యకర్తలు ఉన్నారు.

## సమస్యలపై సకాలంలో స్పందించాలి

◆ పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు ◆ మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్‌నగర్ క్రైం, జూన్ 1 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. కుటుంబ వివాదాలు, భూ సమస్యలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు ఇతర అంశాలకుసంబంధించిన పలువురు బాధితుల వినతులను ఓర్పుతో విని సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం పోలీసు శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు.ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి చట్టపరమైన చర్యల ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రతి అధికారి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ స్పందనాత్మకంగా పనిచేయాలని సూచించారు.అలాగే మహిళలు, వృద్ధులు, సైబర్ మోసాలకు గురైన బాధితుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.

## రెండు సీలింగ్ ఫ్యాన్లను బ్యాంకు శాఖకు అందజేత

**దేవరకద్ర, జూన్1 ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌకుంట్ల శాఖకు, కౌకుంట్ల మండలానికి చెందిన నీలి ఉషన్న, తండ్రి కీ:శే: నీలి పెద్ద చంద్రన్న జ్ఞాపకార్థం రెండు సీలింగ్ ఫ్యాన్లను శాఖకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సౌకర్యార్థం, సామాజిక బాధ్యతతో, గ్రామానికి చెందిన భజనపరుడు నీలి ఊషన్న గ్రామీణ బ్యాంకు కు రెండు ఫ్యాన్లను విరాళంగా అందజేశారు.బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు, సిబ్బంది, వేసవి వేడిని తట్టుకునేందుకు ఈఫ్యాన్లు ఉపయోగపడతాయని తెలిపారు. వారి ఈ ఉదారమైన సహకారంబ్యాంకుకు విచ్చేసే ఖాతాదారుల సౌకర్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సమాజ సేవా దృక్పథంతో చేసిన ఈ దాతృత్వ కార్యక్రమాన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, హృదయపూర్వకంగా అభినందిస్తూ, నీలి ఉషన్నకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం నీలి ఊషన్న సేవా భావాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తూ, ఆయనను ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ క్రాంతి కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జూన్ 1 నుంచి 30 వరకు

## 30 పోలీస్ యాక్ట్ అమలు

◆ అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు నిషేధం

◆ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

**వనపర్తి, జూన్1, ప్రభాతవార్త:** జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజల సాధారణ జీవనాన్ని నిరంతరాయంగా కొనసాగించడం, అనవసర గుమికూడింపులు నివారించడం లక్ష్యంగా జూన్ 01 నుంచి జూన్ 30 వరకు 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీసునితరెడ్డి ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎవరైనా పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం కఠినంగా నిషేధం. ప్రజా జీవనానికి అంతరాయం కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా చోటులేదు" అని స్పష్టం చేశారు. అలాగే "30 పోలీస్ యాక్ట్" ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలుఉన్నాయి.అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపట్టిన వారిపై ఎటువంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ప్రజల భద్రత కోసంపెట్టబడ్డాయి.అందరూ తప్పనిసరిగాపాటించాలని హెచ్చరించారు. ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఏ కార్యక్రమం కావాలన్నా ముందుగానే దరఖాస్తు చేసిఅనుమతి పొందండి. ప్రజల సహకారం వల్లనే శాంతిభద్రతలు నిలుస్తాయి. పోలీసుల చర్యలు ప్రజల రక్షణ కోసమేనని ఎస్పీ తెలిపారు.

## పెన్షన్లు ఇవ్వాలంటూ దివ్యాంగుల రాస్తారోకో

**ఆత్మకూర్ జూన్1,ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో సోమవారం సాయంత్రం తమకు పెన్షన్లు తక్షణమే చెల్లించాలంటూ దివ్యాంగులు, వితంతువులు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు.గత నెలరోజులుగా పెన్షన్లు రాకపోవడంతో అంతాకలితో అలమటిస్తున్నామంటూ పెన్షన్లు పంపిణీ చేయడంలో అటు ప్రభుత్వంగానీ ఇటు ప్రజాప్రతినిధులు గాని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దివ్యాంగులు, వితంతువులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. రాస్తారోకోకుండా సాగుతున్న సమయంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ అటు వైపు నుంచివెళుతుండడంతో ఆయనను దిగ్బంధించి తమకు పెన్షన్లు పంపిణీ చేయడంలో జరుగుతున్న జాప్యం పట్ల వివరణ ఇవ్వాలని పట్టుబట్టడంతో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ బదులిస్తూ మంగళవారం రోజు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టడంతో బుధవారం రోజు పెన్షన్లు చెల్లించేందుకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. రాస్తారోకో మూలంగా ఆత్మకూరు నుండి వనపర్తి,ఆత్మకూరు నుండి మరికల్ వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు.

## కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ జిల్లా చైర్మన్‌గా డా.గీత విశ్వనాథ్

◆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా వై.మల్లికార్జున్

◆ నియామక పత్రాలు అందజేసిన కుంభం శివకుమార్ రెడ్డి

**నారాయణపేట, జూన్ 1 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) డాక్టర్స్ సెల్‌లో నారాయణపేట జిల్లాకు చెందిన పలువురు వైద్యులకు కీలక బాధ్యతలు అప్పగించారు. జిల్లా అధ్యక్షురాలిగా డా. గీత విశ్వనాథ్, జిల్లా ఉపాధ్యక్షుడిగాడా.సచిన్ మంగిల్గి,జిల్లా ప్రధాన కార్యదర్శిగా డా.ఎం.డి.తౌఫీక్ నియమితులయ్యారు. అలాగే రాష్ట్ర డాక్టర్స్ సెల్ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డా. వై. మల్లికార్జున్ నియామకం పొందారు.ఈ సందర్భంగా సోమవారంనారాయణపేటలోని సీవీఆర్ భవన్‌లో మాజీ డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్‌రెడ్డి నూతనంగానియమితులైన నాయకులకు నియామక పత్రాలనుఅందజేశారు.అనంతరం ఆయనమాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ, వైద్య సేవల విస్తరణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో డాక్టర్స్ సెల్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. వైద్య వృత్తిలో సేవాభావంతో పనిచేస్తున్న వైద్యులు సమాజసేవలో మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.నూతన బాధ్యతలు స్వీకరించిన డా.గీత విశ్వనాథ్, డా.వై. మల్లికార్జున్ మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి. సలీం, మున్సిపల్ కౌన్సిలర్ రాజేష్ ఘూట్, ధన్వాడ మండల అధ్యక్షుడు నరహరి,సర్ఫరాజ్ హుస్సేన్ అన్సారీ, పార్టీ నాయకులు, డాక్టర్స్ సెల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**ఉప్పునుంతల, జూన్ 1 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు చేయడం జరుగుతుందని ఎంపిడిఓ వరుణ్ తేజ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణశాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించుకున్న ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమం మండలంలోఘనంగా జరుపుకున్నారు. సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామసర్పంచు చింతగాళ్ళ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల ను ప్రారంభించారు.ఎంపీడీఓ వరుణ్ తేజ, మండల పంచాయతీ అధికారి వెంకటేష్, గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి,ఉప సర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్యగౌడు, కట్ట మైసమ్మ చైర్మన్ ఎడ్ల నరేష్ యాదవ్, పంచాయతీకార్యదర్శి వెంకటేష్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లెలక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి అంతటి శేఖర్ గౌడ్,వార్డు సభ్యులు ఉస్మాన్ ,వీరా స్వామి, మహేష్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి మరో అడుగు..

◆ పేద విద్యార్థుల కోసం ఎంపీ మల్లు రవి ప్రత్యేక చొరవ

◆ గ్రామీణ విద్యార్థుల చదువుకు తోడ్పాటు ◆ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం



సైకిళ్ళను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు, ఎంపీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జూన్1 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి రవాణా సమస్యల పరిష్కారానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి ప్రత్యేక చొరవతో సోమవారం నాగర్‌కర్నూల్ ఐడిఓసి కార్యాలయ ఆవరణలో 80 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. జిందాల్ స్టీల్ పవర్ సంస్థ సౌజన్యంతో సిఎస్ఆర్ నిధులద్వారా ఈ కార్యక్రమం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి నాగర్ కర్నూల్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 74 మంది విద్యార్థులతో పాటునార్లాపూర్ పాఠశాలకు చెందిన 6మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, డీఈఓ రమేష్ కుమార్‌లతో కలిసి ఎంపీ మల్లు రవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లురవి మాట్లాడుతూ తన విద్యార్థి దశలో పేదరికం కారణంగా ప్రతిరోజూ ఐదు కిలోమీటర్లు నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లిన రోజులను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థులు అలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఎదుర్కొనే ప్రధాన సమస్యల్లో రవాణా ఒకటని, సైకిళ్లు అందించడం ద్వారా వారు సమయానికి పాఠశాలకు చేరుకోవడంతో పాటు విద్యపై మరింత ఆసక్తి పెంపొందించుకుంటారని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని, ఇందుకు కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులను ఆయన అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అంగన్‌వాడీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాల్లో సైకిళ్ల వినియోగం అధికంగా ఉంటుందని, ప్రతిరోజూ సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంతో పాటు సమయపాలన అలవడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.24 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే 1000 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలనిఎంపీని ఎమ్మెల్యే కోరారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల చదువుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, సైకిళ్ల ద్వారా వారు సులభంగా పాఠశాలకు చేరుకుని విద్యాభ్యాసాన్ని అంతరాయం లేకుండా కొనసాగించగలరని అన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇది దోహదపడుతుందనితెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎంపీ మల్లు రవి, జిందాల్ స్టీల్ పవర్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సైకిళ్లు తమ విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడతాయని, మరింత కష్టపడి చదివి మంచి ఫలితాలుసాధిస్తామని విద్యార్థులుహైమావతి ఐశ్వర్య, సాదిక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్ కుమార్, కౌన్సిలర్ చంద్రకళ, జిందాల్ సంస్థ ప్రతినిధి రెడ్డి నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారులు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లుశెట్టి, ప్రధానోపాధ్యాయులు రాంజీ, మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# జూన్ 4న మక్తల్‌కు సీఎం రేవంత్ రెడ్డి రాక

◆ కృష్ణా, భీమాపై రూ.1000 కోట్ల బ్యారేజీలకు ఏరియల్ సర్వే

◆ కొడంగల్ ఎత్తిపోతల, ముంపు గ్రామాల పరిశీలన



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి హాజరైన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**మక్తల్, జూన్ 1 ప్రభాతవార్త:** ఈ నెల నాలుగో తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మక్తల్‌కు రానున్నట్లు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. సీఎంతో పాటు మంత్రుల బృందం ప్రాంత ప్రాజెక్టులపై ఏరియల్ సర్వే నిర్వహించనుందని వెల్లడించారు. సోమవారం సాయంత్రం అంబేద్కర్ నగర్ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ,4వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఏరియల్ సర్వే ద్వారా కొడంగల్ ఎత్తిపోతల పథకంతో పాటు కృష్ణా, భీమా నదులపై దాదాపు రూ.1000 కోట్లతో నూతనంగా చేపట్టబోయే మూడు కొత్త బ్రిడ్జికమ్‌బ్యారేజీలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలిస్తారన్నారు.సీఎంతో పాటు కర్ణాటక మంత్రి బోసురాజు, తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తాను కలిసి ఏరియల్ సర్వేలో పాల్గొంటామని తెలిపారు. ముంపు గ్రామాలైన నేరడగాం, భూత్పూర్‌లను కూడాముఖ్యమంత్రి ఏరియల్ సర్వే ద్వారా పరిశీలిస్తారని చెప్పారు.కృష్ణాభీమా నదులపై ఇరు రాష్ట్రాల సహకారంతో చేపట్టబోయే కొత్త ప్రాజెక్టుల ద్వారా ఉత్తర తెలంగాణ ప్రాంతానికి దాదాపు 6 నుంచి 8 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని, దీంతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని మంత్రి శ్రీహరి పేర్కొన్నారు.రూ.100 కోట్లతో ముంపు గ్రామాలకు పునరావాసం కల్పిస్తున్నామని తెలిపారు. ఎన్నికైన కొన్ని రోజుల్లోనే సంగంబండ బండరాయిని పగులగొట్టి ఆ పరిధిలోని గ్రామాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. నర్వ మండలం జంగంరెడ్డి పల్లె వద్ద కొత్త లిఫ్ట్‌ను కూడా త్వరలో ప్రారంభించుకుంటున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ వినీత్, ఇరిగేషన్ ఎస్.ఈ శ్రీధర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు కల్పిస్తాం

◆ అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



రాయిచేడ్‌లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఉప్పునుంతల, జూన్1 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆమేరకు అర్హులైన ప్రతి ఒక కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మించడం జరిగిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని కొరటికల్, రాయిచేడ్ సర్పంచులు ఆర్కపల్లి జగదాంబ దాస్, తోళ్ల లలిత ఆనంద్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణముఖ్యఅతిథిగా హాజరై గృహప్రవేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు, కల్లబొల్లి మాటలు చెప్పి నిరుపేదలకు అన్యాయం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ నిర్మిస్తామని హామీ ఇచ్చి పథకాన్ని అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు విడుతల వారిగా అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత నేటి నుంచి అమలు అవుతుందని మిగిలిపోయిన నిరుపేద కుటుంబాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు గృహ నిర్మాణ సంస్థ డివిజన్ అధికారి హరినాయక్, ఎంపిడిఓ వరుణ్‌తేజ, గ్రామసర్పంచులు ఆర్కపల్లి జగదాంబదాసు, తోళ్ల లలిత ఆనంద్,ఉప సర్పంచ్ హరిష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసి అనంత ప్రతాప్ రెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపిరెడ్డి రమేష్ రెడ్డి , రత్లావత్ కృష్ణ,మాజీ ఎంపీటీసీ గోపిరెడ్డి రఘుపతి రెడ్డి, గోపిరెడ్డి వెంకట్ రెడ్డి , అన్ని శాఖల అధికారులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**వీపనగండ్ల జూన్ 1, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో ఎస్సై జె.నరేష్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపైఅవగాహన కార్యక్రమంసోమవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జె.నరేష్ మాట్లాడుతూ ప్రజలు సీటు బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, త్రిబుల్ రైడింగ్ వల్ల జరిగే ప్రమాదాలు, డ్రంక్‌అండ్ డ్రైవ్ కారణంగా సంభవించే ప్రమాదాలు,చట్టపరమైన చర్యల గురించి వివరించారు.అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,మద్యం సేవించివాహనాలు నడపవద్దని సూచించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్సై పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. అలాగే రైతులు దళారు చేతుల మోస పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచనలు ఇచ్చార. అలాగే తెలియని వ్యక్తులు ఎవరైనా మీ ఫోన్కు ఓటిపి వచ్చింది అడుగుతే రైతులు సమాచారం ఇవ్వద్దు, అలా ఫోన్లు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ అవగాహనకార్యక్రమంలో పోలీసు సిబ్బంది,వాహనదారులు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### సర్పంచ్ కేతూరి ధర్మతేజ

**కొల్లాపూర్,జూన్ 1, ప్రభాతవార్త:** కొండూరు గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మఇండ్ల ప్రారంభోత్సవంలో గ్రామసర్పంచ్ కేతూరి ధర్మతేజ, మాజీ సర్పంచ్ నల్లబోతుల గోపాల్ పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గృహ ప్రవేశ కార్యక్రమాలలో భాగంగా లబ్ధిదారులు వడ్డేమాన్ శారద, నల్లపోతుల అరుణ ల గృహాలు పూర్తయిన సందర్భంగా గ్రామసర్పంచ్ కేతూరి ధర్మతేజ మాజీ సర్పంచ్ నల్లబోతుల గోపాల్‌లు ప్రారంభించారు.వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, గ్రామపెద్దలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ యెన్నంకు ఘనస్వాగతం

**నేడు జాతీయ జెండాను ఆవిష్కరించనున్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



ప్రభుత్వ విప్ యెన్నంకు ఘనస్వాగతం పలుకుతున్న జయశంకర్ భూపాలపల్లి నాయకులు, అధికారులు

**మహబూబ్‌నగర్, జూన్ 1, ప్రభాతవార్త:** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించే అధికారిక కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. జిల్లాలో జరిగే ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఆయన జయశంకర్ భూపాలపల్లికి విచ్చేశారు. ఆయనకు జెన్కో గెస్ట్ హౌస్‌లో జయశంకర్ భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యగౌడ్,ఆర్డీఓ,ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్, యువ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఆయన పోలీసుల చేతగౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమానికి సంబంధించినఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

**వెల్దండ, జూన్ 1 ప్రభాతవార్త:** గ్రామాలలో ఏదైనా విద్యుత్ సమస్య ఏర్పడితే ఆసమస్యను పరిష్కరించడానికి విద్యుత్ అధికారులు సిబ్బందికి తీరకనే దొరుకుతలేదని, విద్యుత్ లబ్ధిదారులు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెల్దండ మండలంలోని గానుగట్టుతాండాలో గత వారంరోజులక్రితం అకాలవర్షం, గాలి బీభత్సం సృష్టించడంతో 3 విద్యుత్ స్తంభాలువిద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పడడంతో సిబ్బందికి అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న పరిష్కరిస్తున్న దాఖలాలే లేవని,నిర్లక్ష్యానికి నిదర్శనమే విద్యుత్ సిబ్బంది అధికారులని పేర్కొంటున్నారు.

## పేదలను విస్మరించిన బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభోత్సవంలో పేద ప్రజల సంతోషాన్ని చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరికిషన్‌నాయక్, దిశా కమిటీ సభ్యులు మోతీలాల్ నాయక్, విజయ్ కుమార్ రెడ్డి, పర్వత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో కృష్ణయ్య, హౌసింగ్ ఏఈ పల్లవి, కార్యదర్శి గిరి, సర్పంచులు రమేష్, శ్రీనునాయక్, రవీందర్ నాయక్, బద్రి, తారా సింగ్, ఉప సర్పంచ్ ప్రసాద్ చారి, శ్రీను ముదిరాజ్, పుల్లయ్య, వెంకటేష్, పురుషోత్తం చారి, మదన్ గౌడ్ తోపాటు తదితరులు ఉన్నారు.

## నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం తగ్గుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులే ప్రజలకు ఆదర్శంగా ఉండాలని పేర్కొంటూ, హెల్మెట్ లేకుండా వచ్చే సిబ్బందిని పోలీస్ స్టేషన్‌లోకి అనుమతించవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరంస్టేషన్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ,వారి విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలు వ్యక్తిగత సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత ఇబ్బందులు ఉన్న సిబ్బంది ప్రతిశనివారం జిల్లాపోలీస్ కార్యాలయంలో నేరుగా తననుకలవవచ్చని తెలిపారు.ఇన్స్‌పెక్టర్ కమలాకర్, ఎస్ఐలు జయప్రసాద్, ఖాదర్, అక్షయదీప్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, వనపర్తి ఎస్పీ సునీత రెడ్డితో కలిసి ప్రాజెక్టు తదితర పరిసర ప్రాంతాల్లో హెలిపాడ్ నిర్మాణం, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. జూరాల ప్రాజెక్టు సమీపంలోని రేవులపల్లి గ్రామం జెన్కో క్వార్టర్స్‌లో, రామాలయం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో, తదితర ప్రాంతాల్లో హెలిపాడ్ ఏర్పాటు చేసేందుకు చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హెలిపాడ్ నుంచి ఆయా ప్రాజెక్టును సందర్శించే దారిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు నియమించాలన్నారు. రెండు రోజులే సమయం ఉండడంతో సీఎం పర్యటించే కాన్వాయ్ రహదారులను మరమ్మత్తు చేయించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ఉంటే సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అవసరమైనచోట బారికేడ్లతో పాటు ఇతర ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు,అదనపుకలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, విద్యుత్‌శాఖ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దారి బంద్ చేసి.. కంచె వేసి..

(మొదటి పేజీ తరువాయి)

గోపులాపూర్ సర్వేనంబర్ 182లో 2ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమికి వెళ్లడానికి పక్కనే ఉన్న గంగాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 982 లోని భూదాన్ భూమి గుండా గత 70 సంవత్సరాలకు పైగా రహదారి వాడుకలో ఉంది. గతంలో భూ యజమానులు, ఆ తర్వాత భూదాన్ బోర్డు పరిధిలోకి వచ్చిన తర్వాత కూడా ఈ దారి గుండానేఎటువంటి అంతరాయం లేకుండారాకపోకలు సాగాయి.అయితే, ఇటీవల కొందరు వ్యక్తులు సదరు భూదాన్ భూమిని తాము కొనుగోలు చేశామని క్లెయిమ్ చేస్తూ,రాత్రికి రాత్రే ఆదారిని పూర్తిగా మూసివేసి అడ్డంగా కంచెవేశారు. దీంతో బాధితుడి భూమినాలుగు వైపులా మూసుకుపోయి (ల్యాండ్‌లాక్డ్) దారి లేని పరిస్థితి ఏర్పడింది.ముఖ్యమైన సాగు సమయంలో పొలానికి వెళ్లే దారి బంద్ కావడంతో రైతు శశాంక్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు.ట్రాక్టర్లు, వ్యవసాయయంత్రాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పాటు.. విత్తనాలు, ఎరువులు తీసుకెళ్లడానికి, కూలీలను పొలానికిపంపడానికి వీలులేకుండా పోయింది.దీనివల్ల తనకు రోజువారీగా తీవ్రఆర్థిక నష్టం వాటిల్లుతోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.
**భూదాన్ చట్టాల ఉల్లంఘన? :** తెలంగాణభూదాన్ యజ్ఞ చట్టం ప్రకారం భూదాన్ భూములను విక్రయించడం, బదిలీ చేయడం లేదా పరాధీనం చేయడం పూర్తిగా చట్టవిరుద్ధం. అటువంటి భూములను కొనుగోలు చేసినట్లు చెబుతున్న సదరు పట్టాదారుల రిజిస్ట్రేషన్ల చెల్లుబాటుపైనే ఇప్పుడు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైగా ఇండియన్ ఈజ్‌మెంట్స్ యాక్ట్1882 (ఈజ్‌మెంట్ ఆఫ్ నెసెసిటీ) ప్రకారం ఏ రైతుకైనా తన భూమిని సాగుచేసుకోవడానికి అవసరమైన రహదారిని పొందే ప్రాథమిక హక్కు చట్టబద్ధంగా ఉంటుంది. అలాంటిది 70 ఏళ్ల నాటి దారిని ఏకపక్షంగామూసివేయడంపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తనకు జరిగిన అన్యాయంపై బాధితుడు శశాంక్ బాదిమి జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాడు. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన (స్పాట్ ఇన్‌స్పెక్షన్) జరపాలని, విలేజ్ మ్యాప్‌లు, రికార్డులను పరిశీలించి చారిత్రాత్మక వాడుకలో ఉన్న సదరు రహదారి సరిహద్దులను పునరుద్ధరించాలని కోరుతూ కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. ఒక చిన్న రైతు జీవనోపాధిని కాపాడటానికి న్యాయం చేయాలని ఆయన ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

## ఆహార భద్రతా తనిఖీలను ముమ్మరం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారులపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. కాల్షియం కార్బైడ్ వంటి నిషేధితరసాయనాలతో పండ్లను పక్వానికి తెచ్చే వారిపై తనిఖీలు నిర్వహించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ అధికారుల సమన్వయంతో పట్టణంలోని పండ్ల గోదాములను తనిఖీ చేయాలని, వినియోగదారులకు సురక్షితమైన పండ్లు అందేలా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని ఆదేశించారు. అలాగే అన్ని ఆహార వ్యాపార సంస్థల యజమానులు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాలని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు ప్రతి నెల ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలోలైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వ్యాపారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మోనిక జిల్లాలో ఆహార భద్రత అమలు, నిర్వహించిన తనిఖీలు, సేకరించిన నమూనాలు,ఆహార వ్యాపార సంస్థలపై తీసుకున్న చర్యలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, డీడబ్ల్యూఓ రాజేందర్‌గౌడ్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్రమోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పేట విద్యార్థి గురుచరణ్ రెడ్డి ప్రతిభ

**నారాయణపేట, జూన్1 ప్రభాతవార్త:** నారాయణపేటకు చెందిన విద్యార్థి షేర్ గురుచరణ్ రెడ్డి జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటాడు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆయన మొత్తం 199 మార్కులు సాధించి దేశవ్యాప్తంగాసీఆర్ఎల్ ర్యాంక్1357ను కైవసం చేసుకున్నాడు. గురుచరణ్ రెడ్డి గణితంలో 73 మార్కులు, భౌతిక శాస్త్రంలో 67 మార్కులు, రసాయన శాస్త్రంలో59 మార్కులు సాధించి ఈ ఘనతను అందుకున్నాడు.అంతకుముందు జేఈఈ మెయిన్స్‌లో99.93 శాతం పర్సంటైల్ సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఈ ర్యాంక్‌తో దేశంలోని ప్రముఖ ఐఐటీలలో ప్రవేశం పొందే అవకాశాలు ఉన్నాయని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. గురుచరణ్‌రెడ్డి తండ్రిషేర్ కృష్ణారెడ్డి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తుండగా, తల్లి ఉట్కూరు ప్రభుత్వ పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్నారు తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, స్వీయ కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురుచరణ్ రెడ్డిని కుటుంబ సభ్యులు,బంధువులు, స్నేహితులు, ఉపాధ్యాయులు అభినందించారు. యువతకు ఆదర్శంగా నిలిచే ఈ విజయం నారాయణపేట జిల్లాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.